# దేశ భవితకు కమ్యూనిజమే మార్గం



సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఎరుపెక్కిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం

2లో

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 27 | డిసెంబర్ | 2024
పేజీలు 8

# కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష






-కమ్యూనిస్టుల త్యాగాలతో పునీతమైన తెలంగాణ
-సిపిఐ పోరాటాలు సువర్ణాక్షర లిఖితం
-ఎర్రజెండాల ఐక్యతే దేశానికి ప్రత్యామ్నాయం
-విచ్ఛిన్నకర శక్తి ఆర్ఎస్ఎస్‌తో దేశానికి పొంచి ఉన్న ప్రమాదం
-శత వసంత సభలో కూనంనేని









**ప్రజాపక్షం/ఖమ్మం :** కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష అని యావత్ దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని పురోగమనం తప్పదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. 99 ఏళ్ల కమ్యూనిస్టు పార్టీ సుదీర్ఘ చరిత్రలో అనేక పోరాటాలు, ప్రజా ఉద్యమాలు, త్యాగాలు ఉన్నాయని, కార్మిక, కర్షక హక్కుల కోసం పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా గురువారం సిపిఐ ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. పాత ధర్నాచౌక్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు సాగిన ప్రదర్శన అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని

మిగతా 2లో..

## సిపిఐ కవాత్, ప్రదర్శనతో

# అరుణావర్ణమైన ఖమ్మం




**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా గురు వారం ఖమ్మం నగరంలో నిర్వహించిన ప్రదర్శనతో ఖమ్మం ప్రధాన రహదారి అరుణావర్ణమైంది. చాలాకాలం తర్వాత ఎర్రజెండాల రెపరెపలను, భారీ ప్రదర్శనను నగర ప్రజలు వీక్షించారు. 100 సంవత్సరాలకు గుర్తుగా జనసేవాదళ్ కార్యకర్తలు 100 మంది అరుణ పతాకాలు చేబూని ప్రదర్శన అగ్రభాగాన కవాతు చేశారు. ఈ కవాతు ప్రజలను ఆకట్టుకుంది. రెడ్‌షర్ట్ వాలంటీర్ల తర్వాత ఖమ్మం

మిగతా 2లో..

## కమ్యూనిస్టుల పోరాటం

# చారిత్రాత్మకం

పైలాన్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన పువ్వాడ





**ప్రజాపక్షం/ఖమ్మం :** కమ్యూనిస్టుల పోరాటం చారిత్రాత్మకమని సర్వం త్యాగాలమయమని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. 99 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో కమ్యూనిస్టు పార్టీ అనేక అటుపోట్లను, నిర్బంధాలను ఎదుర్కొందని ఆయన అన్నారు. సిపిఐ ఆవిర్భవించి శత వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ పర్ణశాల వద్ద గల సిపిఐ పైలాన్ వద్ద అరుణ పతాకాన్ని పువ్వాడ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ 1926 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించిందని బ్రిటిష్ ప్రభుత్వం సిపిఐ నాయకులపై అనేక నిర్బంధాలను ప్రయోగించిందని అనేక కుట్ర కేసులను పెట్టిందని ఆయన తెలిపారు. మీరట్, పెషావర్, విశాద కుట్ర కేసులు ఇందులో భాగమేనని పువ్వాడ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులపై అనేక కేసులు పెట్టిందని వేలాది మంది కమ్యూనిస్టు నాయకులు జైలు జీవితం

మిగతా 2లో..

# కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష

**(మొదటిపేజీ తరువాయి)**

మాట్లాడుతూ పార్టీ పుట్టుకు నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొందని దాదాపు ఒకే సమయంలో ఆవిర్భవించిన ఆర్ఎస్ఎస్ దేశ విచ్ఛిన్నాన్ని కోరుకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ కార్మికులు, కర్షకులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిందన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ సంపన్న వర్గాల కోసం పనిచేసిందని టాటా, బిర్లా, గోయాంక, మఫత్‌లాల్ లాంటి పారిశ్రామిక వేత్తల కోసం కాంగ్రెస్ పనిచేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర నినాదం కూడా కమ్యూనిస్టులదేనని కూనంనేని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అనేక చట్టాలు వచ్చాయని, అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని సాంబశివరావు తెలిపారు. ప్రపంచ చరిత్రలో వినుతికెక్కిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణ ప్రజల జీవనగతిని మార్చిందని ఈ పోరాటంలో అనేక వేల మంది అమరులయ్యారని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు కమ్యూనిస్టుల త్యాగాలతో తెలంగాణ పునీతమైందన్నారు. రావి నారాయణరెడ్డి, మగ్దూం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి పిలుపుతో మొదలైన సాయుధ తెలంగాణ సంగ్రామం తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని భూస్వామ్య వ్యవస్థ పోయి కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా భూమి పేదల పరమైందన్నారు. తెలంగాణ సాధనోద్యమంలో కమ్యూనిస్టులు అత్యంత కీలక భూమిక పోషించారన్నారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఖమ్మంజిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని నల్లమల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్‌అలీ, దేవూరి శేషగిరిరావు, సర్వదేవభట్ల రామనాథం, మనబోతుల కురమరయ్య తో సహా వందలాది మంది ప్రజల అభ్యున్నతి కోసం త్యాగాలు చేశారని వారి త్యాగాలకు వారసులుగా కమ్యూనిస్టులుగా ఉన్నందుకు మేము గర్వపడుతున్నామని సాంబశివరావు తెలిపారు. పూటకొక పార్టీ మారేవారు కమ్యూనిస్టులను విమర్శిస్తున్నారని నీతి, రీతి లేని వారు ఇటువంటి కు విమర్శలు చేస్తుంటారన్నారు. కమ్యూనిస్టుల






అవసరం పెరుగుతుందని మతోన్మాద శక్తులు బరితెగించిన వేళ దేశంలో లౌకికవాదం ప్రమాదంలో పడిందని ఆర్ఎస్ఎస్, బిజెపిలతో దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. వామపక్ష శక్తుల ఐక్యత ఈ దేశంలో మతోన్మాద, బూర్జువా రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా మారుతుందని కూనంనేని తెలిపారు. భవిష్యత్తులో కమ్యూనిస్టుల ఐక్యత విలీనానికి సిపిఐ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

**పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం : బాగం**

కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో పోరాటాల పురిటిగడ్డగా ఖమ్మం ఖ్యాతిగడించిందని అమరుల త్యాగాలు, అనన్య పోరాటాలు ఖమ్మంజిల్లాలో ఎర్రజెండాను మరింత ఎరుపెక్కించాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లాలో ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి ఓ ఉద్యమ చరిత్ర ఉందన్నారు. సిపిఐ శత సంవత్సర ఆవిర్భావ సభలో హేమంతరావు మాట్లాడుతూ గణేశ్వరం, వినోబానగర్, తోటపల్లి లాంటి చారిత్రిక భూ పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ నేతృత్వం వహించిందన్నారు. కోట్ల రూపాయల బయ్యారం ఖనిజ సంపద ప్రైవేటు వ్యక్తుల పరం కాకుండా కాపాడిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. రైతాంగ, కార్మిక, పేద ప్రజల కోసం చారిత్రాత్మక పోరాటాలను కమ్యూనిస్టు నిర్వహించిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రజా పోరాటాలకు పునరంకితమవుదామన్నారు. ఈ సభలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానాలు ప్రసంగించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు వేదికపై ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీలో పనిచేసిన పువ్వాడ నాగేశ్వరరావు, మహ్మద్ మౌలానా, డాక్టర్ పి. గోర్కీ సహా 39 మంది సీనియర్ కమ్యూనిస్టులను సన్మానించారు.

# సిపిఐ కవాత్, ప్రదర్శనతో అరుణావర్ణమైన ఖమ్మం



**(మొదటిపేజీ తరువాయి)**

జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన మహిళా కోలాట దళాలు ప్రదర్శనలో పాల్గొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు ఓపెన్ టాప్ జీబులో ప్రజా ప్రదర్శన ముందుకు సాగగా వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. పాత ధర్నాచౌక్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన జెడ్పి సెంటర్ పాత బస్టాండ్, మయూరిసెంటర్, పెవిలియన్ మైదానం



మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రంకు చేరుకుంది. డప్పు, కోలాట, చప్పుళ్లు, కార్యకర్తల నినాదాలతో ఖమ్మం వైరా రోడ్డు ప్రతిధ్వనించింది. ఇటీవల కాలంలో ఏ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో సిపిఐ ప్రదర్శన నిర్వహించింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు హాజరుకావడం విశేషం. ఎర్ర చీరలు, ఎర్ర చొక్కాలతో ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రదర్శన ఒక పాయింట్ దాటడానికి ఎనిమిది నిమిషాలు పట్టిందంటే ప్రదర్శన ఏ స్థాయిలో ఉందో అవగతమవుతుంది. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి కూనంనేని సాంబశివరావు, బాగం హేమంతరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ జాతీయ మాజీ ఉప ప్రధాన కార్యదర్శి, అమరజీవి నల్లమల గిరిప్రసాద్ విగ్రహం వద్ద జెండాను కూనంనేని ఆవిష్కరించారు.

# కమ్యూనిస్టుల పోరాటం చారిత్రాత్మకం

**(మొదటిపేజీ తరువాయి)**




గడిపారని పువ్వాడ తెలిపారు. ఖమ్మంజిల్లా ఉద్యమ దిక్సూచిగా పనిచేసిందని, వేల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భూ పోరాటం సందర్భంగా అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో జైళ్లు మొత్తం సిపిఐ కార్యకర్తలతో నిండిపోయాయని కార్యకర్తలను జైళ్లలో పెట్టేందుకు స్థలం లేక భూ పోరాట విషయంలో అప్పటి ప్రభుత్వం కమ్యూనిస్టులతో రాజీపడిందని పువ్వాడ పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం సిపిఐ పోరాడిందని ప్రజా సమస్యల పరిష్కారంలో సిపిఐ ముందు వరుసలో నిలిచిందని, 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, ఖానాపురం హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఉపేందర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవితకు కమ్యూనిజమే మార్గం

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** బ్రిటీష్ పాలకులు కబంధ హస్తాల్లో మగ్గుతున్న భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఆవిర్భవించిన సిపిఐ నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోందని, నూరేళ్ల పార్టీగా జనం గుండెల్లో సిపిఐది మహోన్నత స్థానమని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శత వార్షికోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో గురువారం భారీ ప్రదర్శన నిర్వహించారు. కూలీలైన్ సూర్యోదయ పాఠశాల సెంటర్ నుండి ప్రారంభమైన ప్రదర్శన ఎంజి రోడ్, రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్‌కు చేరుకుంది. ప్రదర్శన అగ్రభాగాన రెడ్‌షర్ట్ వాలంటీర్లు వంద జెండాలతో కవాతు చేశారు. నాలుగు మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తలు ఎర్రజెండా ప్రదర్శనలో పాల్గొనడంతో కొత్తగూడెం పట్టణం ఎరుపెక్కింది. పోస్టాఫీస్ సెంటర్‌లో సాబీర్ పాషా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న సిపిఐని మొగ్గలోనే తుంచేయాలని అనేక కుట్రలు పన్నినప్పటికీ ప్రజాబలంతో కుట్రలను ఎదురుంచి నాటి నుండి నేటి వరకు అజేయంగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఆధునిక భారతదేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. కూడు,నీడ లేని పేదల అభ్యున్నతికి, కార్మికులు, కర్షకుల హక్కుల కోసం ప్రజాస్వామ్య రక్షణ కోసం బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు నిర్మించిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. దేశంలో కులపీడిత, మతోన్మాదం, ఆర్థికదోపిడీ పెద్దఎత్తున కొనసాగుతోందన్నారు. కార్పోరేట్లకు దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతున్న తరుణంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలకు ఊపిరిపోస్తూ దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సిపిఐ పోరాడుతోందన్నారు. ప్రజాపోరాటాలకు ఊపిరిపోసేది ఎర్రజెండానే అని, నాటి స్వతంత్ర పోరాటం మొదలు, తెలంగాణ విలీనం కోసం, స్వేఛ్ఛాయిత తెలంగాణ కోసం, కార్మిక, కర్షక పేద వర్గాల సంక్షేమం కోసం జరిగిన అనేక పోరాటాల్లో సిపిఐ అగ్రభాగన నిలిచిందన్నారు. వందేళ్లుగా సిపిఐ నిర్వహించిన ప్రజాపోరాటాలు భావితరాలకు స్పూర్తి అని, మరో వందేళ్లయినా సిపిఐ ప్రజల పక్షం వీడబోదన్నారు. సిపిఐ శత వసంతాలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా 28 కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించడం జరిగిందన్నారు. 2025 డిసెంబర్ 25న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, దమ్మాలపాటి శేషయ్య, ఉదయ్ భాస్కర్, భూక్యా ధస్రు, గెద్దాడి నగేష్, కొమారి హన్మంతరావు, జక్కుల్ రాములు, భూక్యా శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, మునిగడప వెంకటశ్వర్లు, రత్నకుమారి, ధనలక్ష్మి, ఫహీమ్, యూసుఫ్, విజయ్‌కుమార్, ధర్మరాజు, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# సీనియర్ కమ్యూనిస్టు నాయకులకు సన్మానం





ప్రజాపక్షం/ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారిని ఆవిర్భావ సందర్భంగా స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో గురువారం సన్మానించారు. శాసన సభ్యునిగా, శాసన మండలి సభ్యునిగా, ఉమ్మడి ఖమ్మంజిల్లా కార్యదర్శి నుంచి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుని వరకు పని చేసిన పువ్వాడ నాగేశ్వరరావును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, బాగం హేమంతరావు, దండి సురేష్ తదితరులు సన్మానించారు. అనేక దశాబ్దాల పాటు ఖమ్మం ప్రాంతంలో దండుగా నిలిచి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజా ఉద్యమంలో కొనసాగుతున్న మహ్మద్ మౌలానా, కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టి తండ్రి పారుపల్లి రామయ్య వారసత్వాన్ని పునికిపుచ్చుకుని కమ్యూనిస్టుగా కొనసాగుతూ ప్రజా వైద్యునిగా పేరొందిన డాక్టర్ పారుపల్లి గోర్కీని కూనంనేని తదితరులు సన్మానించారు. అలాగే బోజెడ్ల సూర్యారావు, వేమిరెడ్డి రామిరెడ్డి, చింతకాయల వెంకటేశ్వర్లు, గడల సరస్వతి, బోడపోతుల లక్ష్మయ్య, తూము సుశీల, పుచ్చకాయల నీలమ్మ, పారుపల్లి రాఘవులు, పయ్యావుల లింగయ్యలను సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు సన్మానించారు. సన్మానించబడిన వారిలో గుర్రం రామయ్య, వెంపటి చిన్నకృష్ణమూర్తి, దండి నారాయణమ్మ, బానోత్ గడ్డా నాయక్, నాగండ్ల సూర్యనారాయణ, బానోత్ తారాచంద్, యంగల ఏలిష్, పల్లెబోయిన జానయ్య, మంగ్యా నాయక్, సచ్చ విశ్వనాథం, బొమ్మిశెట్టి రామనాథం, పొన్నం వెంకయ్య, ఉప్పగండ్ల సత్యం, రెడ్డిబోయిన సీతయ్య, మేకల వీరమ్మ, కప్పెర అనసూర్య, అల్లం పాపిరెడ్డి, దుశ్చర్ల పిచ్చయ్య, యల్నాటి లక్ష్మయ్య, పాపినేని లక్ష్మమ్మ తదితరులను సన్మానించారు. సాయుధ తెలంగాణ పోరాటంలోనూ ఆ తర్వాత పార్టీ నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని వారిని సన్మానించడం ఆనందాన్ని ఇస్తుందని కూనంనేని తెలిపారు.

# పేదలకు అండ ఎర్రజెండా

**సిపిఐ జిల్లా నాయకులు పివిరావు**



ప్రజాపక్షం/కొణిజర్ల : నిరుపేదలకు ఎప్పటికి అండగా ఉండేది ఎర్ర జెండా మాత్రమే అని సిపిఐ జిల్లా నాయకులు పివిరావు అన్నారు. మండల పరిదిలోని తనికెళ్ల గ్రామంలోని సిపిఐ కార్యాలయంపై శతజయంతి ఉత్సవాల సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పివిరావు మాట్లాడుతు పేదల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాల మెడలు వంచి పనిచేయించేది కేవలం కమ్యూనిస్టులు మాతరమేని ఆసత్తా ఎర్రజెండాలకు మాత్రమే ఉందని ఆయన ఉద్ఘాటించారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజలమధ్య నిత్యం ఉండి ప్రజాసమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేసేది కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు. కమ్యూనిస్టులు లేకుంటే ప్రజాసమస్యలు వెలుగులోకి రావని సమస్యలు పరిష్కారం కూడా కావని ప్రజలు కమ్యూనిస్టుల పక్షాన నిలబడితేనే ప్రజలకు మంచి జరుగుతుందని ప్రస్తుతం రాష్ట్రంలో , దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరిగిందని అన్నారు. ప్రజాసమస్యల నరిష్కారంకోసం ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి సమస్యల సాధనకోసం ముందుండేది కమ్యూనిస్టులు అని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ తనికెళ్ల గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, పిన్నం పుల్లయ్య, గడల భాస్కర్‌రరావు, పాపిట్ల ఏసు, పసుమర్థి శంకర్‌రావు, బాసా నాగరాజు, పెదమళ్ల రత్తమయ్య, పొట్లపల్లి సీతారాములు, లేడిబోయిన నాగేశ్వరరావు, బాణోత్ రామయ్య, వేముల నాగయ్య, లేడిబోయిన సైదారావు, గుమ్మిడెల్లి రామారావు, గుమ్మిడెల్లి సైదారావు, బెజవాడ వీరభద్రం, మాచర్ల రమేష్ పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీకి పురోగమనమే తప్ప తిరోగమనం లేదు

**సిపిఐ మండలం కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్**



ప్రజాపక్షం/నేలకొండపల్లి : ప్రజల కొరకు సర్వం ఒడ్డి పోరాడిన వేలాది మంది త్యాగాధనలకు కాణాచి కమ్యూనిస్టు పార్టీ. భారత కమ్యూనిస్ట్ పార్టీకి భవిష్యత్ లో పురోగమనమే తప్ప తిరోగమనం లేదు అని సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో లోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో సీపీఐ శత వసంతాల సందర్భంగా మండలం సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వర రావు ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ నూతన పార్టీ దిమ్మెను ఏర్పాటు చేశారు. పార్టీ నూతన దిమ్మెను భాను ప్రసాద్ ఆవిష్కరించి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాల అయినది అని ఈ శత వసంతాల లో శక్తివంతమైన నాయకులు వారి త్యాగాలు కమ్యూనిస్ట్ పార్టీ ని చరిత్ర శిఖరాన నిలిపాయి అని తెలిపారు. పేద ప్రజలకు దన్నుగా నిలిచిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని బూర్జువా పార్టీలు పదవుల కోసం, పంపకాల కోసం, అధికారం కోసం మాత్రమే పని చేస్తారని అన్నారు. ఎర్ర జెండా పేదలకు ధైర్యాన్ని ఇచ్చిందని, బాధితులకు బాసటగా నిలిచిందని అనేక చారిత్రక విజయాలను సాధించిందని ఆయన తెలిపారు. ఆర్థిక అంతరాలు నిత్యం పెరుగుతుండడం తో ప్రజాలకు రక్షణ కరువైన ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీల అవసరం పెరుగుతుందన్నారు. సామాన్యుల హక్కుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులను బలపర్చాలని అన్నారు. అనంతరం కర్నాటి క్రిష్ణయ్య భవనం వద్ద కాశబోయన ఆయెధ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఎం మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల కౌన్సిల్ సభ్యులు, కర్నాటి నళిని రాణి,మేకల పుల్లయ్య, రాయల మాధరావు, పొలంపల్లి నారాయణ,పలాపాటి అశోక్, మండలం నాయకులు చెన్నబోయిన మల్లయ్య, చావా గణపతి, నంబూరి నారాయణ, ముత్యాల వేంకటేశ్వర్లు , భధ్రజీ వేంకటేశ్వరరావు, మాలోతు ఆయెధ్య, వల్లల కృష్ణ, భూక్యా రాములు, గుడిమెట్ల శ్రీనివాసరావు, బడుగు మాధవరావు,గుగులోతు స్వామి నాయక్, దొండా వెంకన్న, మూడు శ్రీనివాసరావు, ఎచ్చెర్ల గౌరి శంకరావు, మహేశ్వర అప్పారావు, దాసరి స్వామినాధం, మహిళా నాయకులు మారిశెట్టి విజయదుర్గ, బడుగు రాజేశ్వరి, సిఐటియు జిల్లా నాయకుడు గండారపు రామారావు, సిపిఎం నాయకుడు కొల్లి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగాల, పోరాటాలకు చిహ్నామే ఎర్రజెండా

ప్రజాపక్షం/కరకగూడెం: ఎందరో త్యాగాల పోరాటమే ఈ ఎర్రజెండా అని, వారి త్యాగాలతో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ పార్టీ కరకగూడెం మండల కార్యదర్శి వంగరి సతీష్ అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం కరకగూడెం మండలంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. గ్రామ గ్రామాన ఎర్రజెండాలు తోరణాలు అలంకరించి సిపిఐ పతాకాలను ఎగురవేశారు. కరకగూడెం మండలంలో మండల హెడ్ క్వార్టర్ 6 గ్రామ శాఖలలో ఎర్రజెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బుడగం సతీష్, మండల సీనియర్ నాయకులు బోడ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ శత వసంత ఉత్సవాల జెండా ఆవిష్కరణ



ప్రజాపక్ష/ సత్తుపల్లి : సిపిఐ శత వసంత ఉత్సవాల వేడుకలు సత్తుపల్లి పట్టణంలో అంగరంగ వైభవంగా పార్టీ శ్రేణులు గురువారం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ హాజరై జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 ఏళ్ళ పోరాట చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ఉత్సవాలు నిర్వహించుకోవటం ఆనందంగా ఉందన్నారు.1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో బడుగు, బలహీన వర్గాలు, కార్మిక , కర్షకుల అభ్యున్నతి కోసం ఆవిర్భంవించిన సిపిఐ పార్టీ ఎన్నో పోరాటలు, ఉద్యమాలు చేసిందన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డిడ కొమురయ్య, బందగీ లాంటి ఎందరో సామాన్యులను సైతం సాయుదులుగా మార్చిందని, రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్దం మోహిద్దీన్ లాంటి ఎందరో త్యాగదనులు నిర్మించిన పార్టీ సిపిఐ అన్నారు. భారతదేశంలో మొట్టమొదటిగా సంపూర్ణ స్వతంత్ర్యం కావాలని నినదించి పోరాడిన పార్టీ సిపిఐ అని, పార్టీపై అనేక రకాల కుట్ర కేసులు పెట్టి, ఎన్ని నిర్బంధాలు వచ్చినా ఎందరో అమరవీరుల త్యాగఫలంతో ఈనాటికి పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీ అజేయమైందని, ఈ భూ ప్రపంచం ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్.కె రంజాన్‌బి, సోషల్ మీడియా కన్వీనర్ అజయ్, యువజన సమాఖ్య నాయకులు హమీద్, వేంసూరు మండల నాయకులు షేక్ లాల్ మహ్మద్, రమేష్, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు రహ్మతుల్లా పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ శత వసంతాల వేడుకలు




ప్రజాపక్షం/ అశ్వారావుపేట : నియోజకవర్గ కేంద్రం అశ్వారావుపేటలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) శత జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి భారీ ఎత్తున డప్పువాయిద్యాలతో, మైకు ప్రచారంతో పండుగ వాతావరణ తలిపించే ఎర్రజెండాలు పట్టుకుని పట్టణంలో భారీ ఊరేగింపును నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సయ్యద్ సలీం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్య రాకముందు భారత కమ్యూనిస్టు పార్టీ 1925లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడిందని, బ్రిటిషు వారికి వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకంగా సిపిఐ వ్యవహరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసి నాయకులు పఠాన్, జలాల్, చెన్నారావు, వెంకటేశ్వరరావు, రాజు, సత్యవతి, రిజ్వాన రసుల్‌బీ, శ్రీవాణి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, తదితర యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్లు



ప్రజాపక్షం/జూలూరుపాడు: ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమ సమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ, ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ పునరుద్ఘాటించారు. సిపిఐ 100 వ ఆవిర్భావ వార్షికోత్సవాలను జూలూరుపాడు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై సిపిఐ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఓఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. నాగుల్ మీరా, సిపిఐ నాయకులు ఎల్లంకి మధు, సొసైటీ డైరెక్టర్ కల్లోజి రజిని, గార్లపాటి వీరభద్రం, సిరిపురపు వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, వల్లమల్ల సామేలు, గుండే పిన్ని మధు, కొండ వీరయ్య, యాస రోశయ్య, ఎస్‌కే చాంద్ పాషా, బడుగు వీరస్వామి, చిమట ముత్తయ్య, సుబ్బెన సూర్యం, కంచర్ల రాజు, ఎల్లంకి శీను, తాత నరసింహారావు, పాలెపు ప్రభాకర్, గార్లపాటి శివకృష్ణ, నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్, కొట్టే శ్రీను, సటు రామారావు, బరగడ రమేష్, పసుపులేటి పవన్, బర్ల ప్రేమమ్మ, ఇల్లంగి ఆంథోని, శీలం సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా వ్యాపితంగా సిపిఐ శత వసంత సంబర దృశ్యాలు



# స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

**డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క**



**ప్రజాపక్షం/ మధిర :** రానున్న స్థానిక సంస్థలు మున్సిపల్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని డిప్యూటీ సిఎం, మధిర శాసనసభ్యులు మల్లు భట్టివిక్రమార్క కోరారు. మంగళవారం రాత్రి మధిర మండలం పరిధిలోని దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో నిర్వహించిన మధిర, ఎర్రుపాలెం, మున్సిపాల్టీ పరిధిలోని ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు స్థానికంగా ఉన్న నాయకులపై ఉన్నదని, ఆ లక్ష్యసాధన దిశగా కష్టపడి పనిచేనయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చూసి పార్టీలోకి వచ్చే వారికి అవకాశం కల్పించేందుకు స్థానికంగా ఉన్న నాయకులందరూ సమిష్టిగా సమన్వయంతో బాధ్యతయుతమైన నిర్ణయంతో అడుగులు వేయ్యాలని అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతిఒక్క నాయకుడు కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, పరోక్షంగా సీనియర్ నాయకులకు గుర్తింపు ఉంటుందని వెల్లడించారు. పార్టీకి నష్టం చేకూరేలా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని సున్నితంగా మందలించారు. మధిర ప్రజలు తనపై నమ్మకం ఉంచి మద్దతుగా నిలిచి ప్రజా ప్రతినిధిగా చట్టసభలకు పంపారని, ఆ నమ్మకాన్ని తాను వమ్ము చేయనని నాల్గొవసారి గెలిపించి డిప్యూటీ సిఎంను చేశారని అన్నారు. నియోజకవర్గంలో ఒక ప్రణాళిక లక్ష్యంతో అభివృద్ధికై తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రజా ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని స్థానిక నాయకులు గుర్తిస్తూ అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ముందుగా మండల పరిధిలోని బయ్యారం చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి ఆడబిడ్డలకు తులం బంగారం ఇచ్చి తీరుతాం : పొంగులేటి



**ప్రజాపక్షం/పెనుబల్లిః** కళ్యాణలక్ష్మి ఆడబిడ్డలకు తులం బంగారం ఇచ్చి తీరుతామని రెవెన్యూ, ఐ అండ్ పిఆర్, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం పెనుబల్లి మండల కేంద్రంలోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేసి ఖజానాను ఖాళీ చేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 2 లక్షల ఇళ్ళు మాత్రమే ఇచ్చిందని ఆయన విమర్శించారు. అప్పులను సరిచేసుకుంటూ, వడ్డీలు చెల్లిస్తూ ప్రభుత్వం ఇబ్బందులకు గురవుతున్నా ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 25 లక్షల ఇళ్ళు మంజూరు చేశామని ఆయన తెలిపారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి నాటి నుండి రానున్న నాలుగు సంవత్సరాల్లో తెలంగాణలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని ఆయన హామి ఇచ్చారు. డబుల్ బెడ్రూంలు మంజూరు చేస్తామని మాయ మాటలు చెప్పి మాయ మాటలతోనే అధికారం పొంది రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పదవిని అనుభవించిన కేసీఆర్ ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఋణమాఫీ కోసం రూ. 21 వేల కోట్లు ఇప్పటికే విడుదల చేశామని, రైతులకు ఋణమాఫీ జరిగిందని, ఇంకా ఏమైనా సమస్యలుంటే పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు. పెనుబల్లి పంచాయితీకి అభివృద్ధి క కార్యక్రమాలకు నిధులు అడిగారని, మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ళు 3500 మంజూరు చేశామని, సత్తుపల్లి నియోజకవర్గం నేను పుట్టిన నియోజకవర్గం అని పాలేరు నియోజకవర్గం నన్ను గెలిపించి మంత్రి చేసిన నియోజకవర్గం అని, పాలేరు నియోజకవర్గానికి ఎన్ని ఇళ్ళు మంజూరు చేస్తే అన్ని ఇందిరమ్మ ఇళ్ళు సత్తుపల్లి నియోజకవర్గానికి మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. బీఆర్ఎస్ పాలనలో అందిన కాడికి దోచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది నిధులు తీసుకువస్తున్నామని, మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి రఘురామిరెడ్డి, రాష్ట్ర ఐడిసి కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, ఇతర నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుగులేని శక్తిగా సిపిఐ

**సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/సుజాతనగర్:** కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నాయకత్వంలో సుజాతనగర్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పునరాద్ఘటించారు. గురువారం సుజాతనగర్ మండల కేంద్రంలో రజబ్ అలీ భవన్‌లో సిపిఐ పార్టీ 100వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా రజబ్ అలీ భవన్లో సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం అక్కడనుండి ఎర్రజెండాలు చేత పట్టి, ఎర్ర చొక్కాలను ధరించి వందలాది సిపిఐ పార్టీ నాయకులతో ర్యాలీగా బయలుదేరి నాయకులగూడెంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కోమరి రామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సుజాతనగర్ మండల కేంద్రంలో సిపిఐ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దసురు, సిపిఐ మండల సంయుక్త కార్యదర్శి కుమారి వీర హనుమంతరావు, సహాయ కార్యదర్శి పొదిల శ్రీను, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు భాగం




శేషభూషణం, తాళ్లూరు ధర్మారావు, ఏఐటియుసి మండల అధ్యక్షుడు వీర్ల మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు కేశవరావు, సుజాతనగర్ అధ్యక్షులు వీర్ల దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకల వెంకటేష్, గడ్డం రాజేందర్, సిపిఐ నాయకులు భాగం కృష్ణ, శంకర్, ముక్కెర మురళి, గణేష్, బండి రమేష్, దొడ్డ వెంకన్న, ఎర్నం రాజు, రాజేష్, మంగ్య, శశికాంత్, శ్రీను, కృష్ణ, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కష్ట జీవుల అండ ఎర్రజెండా : కల్లూరి



**ప్రజాపక్షం/చర్ల :** ఎన్నో సమరాలు, అంతకు మించిన మరెన్నో త్యాగాలను పలుముకున్న భారత కమ్యూనిస్టు (పార్టీ సిపిఐ) శత వంసత వేళ మండల పరిధిలోని గ్రామగ్రామన సిపిఐ ఎర్రజెండాలు రెపరెపలాడాయని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి నూపా పోతయ్య నూరేళ్ల ఎర్రజెండాను ఎగురువేశారు. అనంతరం కల్లూరి మాట్లాడుతూ సిపిఐ నూరేళ్ల పార్టీగా అవతరించడం ఆనందంగా ఉందని, ఆ పార్టీలో తాను ఉండటం గర్వకారణంగా ఉందని చెప్పారు. దేశస్వాతంత్ర్యానికి పూర్వమే ఏర్పడిన సిపిఐ పార్టీ భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకభూమికి పోషించినట్లు చెప్పారు. బ్రిటీష్ దొరలను ఎదురుంచి తూపాకీతూ టాలకు గుండెలను ఎదురుగా నిలిపిన ఎందరో త్యాగధనులు ఈ పార్టీ సంపదని చెప్పారు. భూమి, భుక్తి కోసం పేద ప్రజల బ్రతుకుల బాగుకోసం సిపిఐ తొలినాళ్ల నుండి నేటి వరకు అనేక పోరాటాలు నిర్వహించిందని, ఇప్పటికే అదే నినాదంతో ప్రజాక్షేత్రంలో వందేళ్ల పార్టీకి ఉందన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో నిరక్షరాస్యులైన ప్రజలకు సేవచేస్తూ వారి హక్కుల సాధనకు కృషి చేస్తున్న పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్డగర్ల తాతాజీ , పాలంచ రామారావు, నూప తిరుపతి, నూపా రాము, కోడిరెక్కల రాజారావు, కట్టం నాగేశ్వరరావు, ఆంద్రు వామనరావు, నల్లూరి కృష్ణార్జున రావు, చల్ల లక్ష్మీ నారాయణ, మునిగెల రామారావు, కోటి ముత్యాలరావు, ఉప్పులూరు నాగరాజు, పొడియం ఆదిలక్ష్మి , కాకర్ల అనసూయ, గాయం సీతారామ, పయ్యావుల జయమ్మ, కల్లూరి సీతారాములు, కొరమం భుజంగరావు, సున్నం బుజ్జి, మడి చుక్కయ్య, బాలరాజు, వీరేంధర్, స్వామి, నందన్,తేజ, తరుణ్, సారయ్య, దుర్గయ్య, మల్లా నాగేశ్వరరావు, మునిగల సతీష్, సినిడి దుర్గారావు, కోట శంకర్, వెంకట నర్సమ్మ, నానిపెల్లి భద్రం, బుడిగి గణేష్, నాగేశ్వరరావు, నాగమ్మ, తులసమ్మ, సమ్మక్క , స్వప్న, భద్రమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్‌లోకి బజాజ్ ఎలక్ట్రికల్ ఆటోలు విడుదల



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆటో రంగంలో దిగ్గజ సంస్థయైన బజాజ్ త్రీ విలర్ రంగంలో ప్యాసింజర్, కమర్షియల్ విభాగంలో నూతనంగా రూపొందించిన ఎలక్ట్రికల్ ఆటోలను ఖమ్మం మార్కెట్‌లోకి విడుదల చేశారు. గురువారం వెంకటరమణ ఆటో మొబైల్స్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన ఎలక్ట్రికల్ ఆటోలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బజాజ్ డివిజన్ ఆర్ఎం బాబ్జీ మాట్లాడుతూ 70 సంవత్సరాల సర్వీస్ ఉన్న బజాజ్ సంస్థ కస్టమర్ల ఆలోచనలకు తగినట్లుగా, వాహనాలను మార్చుకుంటూ బజాజ్ సంస్థ 95 శాతం మార్కెట్ షేర్ కలిగి ఉందన్నారు. వెంకటరమణ ఆటో మొబైల్స్ కస్టమర్ల సౌలభ్యం కొరకు డబుల్ డెక్కర్ షోరూంను అందుబాటులోకి తీసుకు రావడం చాలా ఆనందదాయకమన్నారు. వివిసి, వివిఆర్ గ్రూప్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 35 ఏళ్ల క్రితం మా నాన్న వీరయ్యచౌదరి స్థాపించిన వెంకటరమణ ఆటో మొబైల్ సంస్థను ఇంతలా ఆదరిస్తున్న కస్టమర్లు, ఫైనాన్షియర్లు, ట్రేడ్ యూనియన్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. బజాజ్ ఆటో షోరూంను కస్టమర్ల సౌకర్యార్థం కార్ షోరూంల కంటే దీటుగా అభివృద్ధి చేశామన్నారు. బజాజ్ ఆటో ఇండియాలోనే కాకుండా సుమారు 100 దేశాలలో విస్తరించడం గర్వకారణమన్నారు. ఖమ్మం బజాజ్ షోరూం నందు సౌకర్యవంతమైన, విశాలమైన సర్వీస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా సిఎన్‌జి, పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రికల్ అన్ని రకాల ఆటోలకు ఒకేచోట క్విక్ సర్వీస్ కల్పించామన్నారు. మా నాన్న వీరయ్య చౌదరి స్థాపించిన రామా ఫైనాన్స్ ద్వారా ఆటో కస్టమర్లకు తక్కువ వడ్డీతో రుణాలు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ వీరేన్ చౌదరి మాట్లాడుతూ బజాజ్ ఎలక్ట్రికల్ ఆటోలు ఖమ్మం మార్కెట్‌లోకి రావడం సంతోషంగా ఉందన్నారు. బజాజ్ ఆటో అంటేనే స్వయం ఉపాధిలాంటిదన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం కొరకు ఈ ఎలక్ట్రికల్ ఆటోలను తీసుకు రావడం జరిగిందన్నారు. బజాజ్ ఎలక్ట్రికల్ ఆటోలు ప్యాసింజర్, కమర్షియల్ విభాగాలలో విడుదలైనట్లు ఆయన తెలిపారు. ఒక్కసారి చార్జ్ చేస్తే 200 కిలో మీటర్ల మైలేజ్ ఇస్తుందని గంటకు 45 కిలో మీటర్ల స్పీడ్ వెళ్తుందన్నారు. పెద్ద బ్యాటరీ (8.9 కెడబ్ల్యూహెచ్), 2 స్పీడ్ ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్, అడ్వాన్డ్స్ పిఎంఎస్ మోటార్, బిగ్ ట్యూబ్‌లెస్ రేడియల్ టైర్స్‌తో లభ్యమవుతుందన్నారు. ఎలక్ట్రికల్ ఆటో ఎక్స్ షోరూం ధర రూ.3,33,294 నుండి మొదలవుతుందన్నారు. మొదటి బజాజ్ ఎలక్ట్రికల్ ప్యాసింజర్ ఆటోను కల్లూరు నివాసి రజనికాంత్‌కు, కమర్షియల్ ఎలక్ట్రికల్ ఆటోను అశ్వారావుపేట నివాసి హేమంత్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిసి గ్రూప్ ఛైర్మన్ వంకాయలపాటి ద్రౌపతి,సంస్థ ఉద్యోగులు, సిఈవోలు, జిఎంలు, మేనేజర్లు, బజాజ్ కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కమ్యూనిజం అజేయం..అజరామరం

**ప్రజాపక్షం/ములకలపల్లి:** కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ 1925 చివరిలో కాన్పూర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించిందని, భారతదేశములో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా స్థాపించిన వ్యక్తులు ఎంఎన్ రాయ్, ఎవెలిన్ రాయ్‌ట్రెంచ్, అబాని ముఖర్జీ, రోసా ఫటింగోవ్, మహ్మద్ అలీ, మొహమ్మద్ షఫీక్‌లు సిపిఐ పార్టీ యొక్క కార్యక్రమాన్ని భారతదేశ పరిస్థితులకు తగినట్లుగా రూపొదించాలని నిర్ణయించారని సిపిఐ ములకలపల్లి మండల కార్యదర్శి ఎండి యూసుఫ్ అన్నారు. సిపిఐ శత జయంతి వేడుకల సందర్భంగా జరిగిన జెండా విష్కరణ కార్యక్రమంలో భాగంగా మండలంలో వివిధ శాఖలో జెండా ఆవిష్కరణలు జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్దిలో దేశ ప్రజల సంక్షేమంలో సిపిఐ పాత్ర మరువలేనిద న్నారు. 100 ఏళ్లుగా ఎర్ర జెండాను మోస్తున్న వీరులకు వారి కుటుంబాలకు, వీర మరణం పొందిన అమరులకు కష్టాలు కన్నీళ్లు ఎన్నో త్యాగాలతో పార్టీని కాపాడుతున్న ప్రతి కమ్యూనిస్టు ముద్దు బిడ్డలకు సెల్యూల్ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రమేష్, నాయకులు జబ్బార్, వీరునాయక్, ఇమాన్యుల్, బైరు సాయి, ముకేష్, పాల్గొన్నారు.



# డైట్‌కు మహర్దశ

**-మంత్రి తుమ్మల కృషితో**
**రూ. 8.62 కోట్ల నిధులు మంజూరు**
**-నేడు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని డైట్ కళాశాలకు మహార్ధశ రానుంది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయి. రాష్ట్రంలోని రెండు కళాశాలలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హోదా లభించగా అందులో ఖమ్మం నగరంలోని డైట్ కళాశాల ఒకటి. ఈ నేపథ్యంలో నిధులు తీసుకువచ్చి వాటిని అభివృద్ధి చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంతో కృషి చేశారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) ఖమ్మంలో 1990 91 సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది. దీని ప్రధాన ఉద్దేశం జిల్లా స్థాయిలో విద్యా శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించటం కోసం నెలకొల్పారు. అప్పుడు టిటిసి కోర్సు ఒక ఏడాదిగా ఉండేది. 150 సీట్లు ఉండేవి. ఈ సంస్థ అప్పటి నుండి ఉపాధ్యాయ శిక్షణకు ప్రాముఖ్యతనిచ్చి నాణ్యమైన విద్యావ్యవస్థను స్థాపించేందుకు దోహదపడింది. 1991లో ఖమ్మంలోని కొత్త భవనాలు ఏర్పాటు చేయబడ్డాయి. శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపాధ్యాయులకు నైపుణ్యాభివృద్ధి, విద్యా శిక్షణ, పరిశోధనలు, ఆవిష్కరణలు అందించేందుకు ఉపయోగపడుతున్నాయి. 2000 సంవత్సరంలో డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్సు (డిఈడి) మొదలైంది. తర్వాత జరిగిన మార్పుల్లో 2014 15 విద్యా సంవత్సరంలో డిఎడ్ కోర్సు డిఈఎల్ ఎడ్ కోర్సుగా మారింది. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుగా రూపొందింది. ఈ కోర్సు నందు మొదటి సంవత్సరం 100 సీట్లు, రెండవ సంవత్సరం 100 సీట్లు ఉన్నాయి. 50 సీట్లు తెలుగు మీడియా, 50 సీట్లు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు కేటాయించారు. ప్రస్తుతం డైట్‌లో డిఈడి కోర్సు మాత్రమే నిర్వహిస్తుండగా ఇక నుంచి సిఈవోతో డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ (డిపిఎస్ఈ) కోర్సు రానుంది. ఈ కోర్సు ఆధారంగా అంగన్‌వాడీ పిల్లలకు, ఎల్‌కెజి పిల్లలకు బోధించేందుకు అవసరమైన టీచర్లు సన్నద్ధమవుతుంటారు. వీటితో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సంబంధించి న ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. డైట్ కళాశాల సిఈవోగా అభివృద్ధి చెందడంతో అదనపు తరగతి గదులు, లైబ్రెరీ రూము,కంప్యూటర్ రూము, సెమినార్ హాల్, ల్యాబులు, స్పెషల్ ఎడ్యుకేషన్ యూనిట్, రీసెర్చ్ అండ్ ఎన్నివేషన్ సెంటర్, ప్రహరీ గోడ, ప్రస్తుతం ఉన్న డైట్ కళాశాలకు మరమ్మతులు చేపట్టనున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, ఉన్న వాటికి మరమ్మతులు, మంచినీటి సౌకర్యం, పార్కింగ్ సౌకర్యం, క్యాంటీన్ తదితర సౌకర్యాలను కల్పించనున్నారు. డైట్ కళాశాల అభివృద్ధికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూ.8.62 కోట్ల నిధుల మంజూరుకు కృషి చేశారు. నేడు అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారు.

# ఘనంగా సిపిఐ శత వసంతాల వేడుకలు

**-వారి త్యాగాలతో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలి**
**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య**




**ప్రజాపక్షం/మణుగూరుః** సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మణుగూరు మండలం పట్టణంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. గ్రామ గ్రామాన ఎర్రజెండాలు తోరణాలు అలంకరించి సిపిఐ పతాకాలను ఎగురవేశారు. మొత్తం మణుగూరు మండలం, పట్టణంలో సుమారు 50 జెండాలు ఎగురవేశారు. బొగ్గుముఠా, గుమస్తాల సంఘం లెనిన్, నగర్ బాపన కుంట (మణుగూరు) , రామజవరం, సామాయిగూడెం గ్రామాల్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య హాజరై జెండాల ఎగరవేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 1925 ఉత్తరప్రదేశ్ లోని ఖాన్పూర్లో ఎంఎన్ రాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిందని, నాడు దేశ స్వాతంత్రం కోసం మొదలుకొని నేడు తెలంగాణ సాయుధ పోరాటం వరకు అడుగడుగున పేద ప్రజల సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం సమానత్వం కోసం, నిత్యం పోరాటం కొనసాగిస్తూనే ఉందని వారన్నారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి స రెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మి నారాయణ, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్కె సర్వర్, వైరాంగోపాల్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథం, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, పాయల లక్ష్మయ్య మాజీ సర్పంచ్ బాడిస సతీష్, గౌరవ అధ్యక్షులు తోట రమేష్ జక్కుల రాజబాబు, కార్యవర్గ సభ్యులు కనితి సత్యం, వజ్రా వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగని సమ్మక్క ,దుబ్బాక నిర్మల, సుజాత, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాల సత్యనారాయణ ,సురేందర్ రెడ్డి, తూపుడు శీను, తోపుడు గోవిందు కన్నెబోయిన ప్రసాద్, శ్రీకాకుళం వీరమల్లు, లింగ స్వామి, భీమరాజు కృష్ణ, ధండగుల బాబు ,కణతాల కోటయ్య, ప్రవీణ్, సురేందర్, వీరన్న, మంద కోటి, యనమల సుధాకర్ అనేకమంది గ్రామ శాఖ కార్యదర్శిలు, ముఖ్యులు, మహిళలు, యువకులు ఈ జెండా పండుగలో పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నేత ఏపూరి బ్రహ్మం మృతి



**-ఊట్కూర్‌లో నివాళులర్పించిన**
**సిపిఐ, వివిధ పార్టీల మృతి**



**ప్రజాపక్షం/కామేపల్లి:** సిపిఐ సీనియర్ నాయకులు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు , భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం(75) బుధవారం హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఆయన నివాసమైన ఊట్కూరు తీసుకొచ్చారు. మృతదేహాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు ఎర్రజెండాను కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా ఇన్చార్జి కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎర్రబాబు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, ఏపూరి లతాదేవి సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా భాగం మాట్లాడుతూ సిపిఐ పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటు పడ్డారని తెలిపారు. ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని సిపిఐ పార్టీని బలోపేతం చేశారని అన్నారు. సింగరేణిలో సింగరేణి వర్కర్స్ కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో కీలక భూమిక పోషించాడని తెలిపారు. అలాంటి వ్యక్తి దూరం కావడం పార్టీకి తీరని నష్టమని అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి సొసైటీ ఛైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తే అహ్మద్, సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల నాయకులు ఎ అచ్చయ్య, సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు ఇంజం నాగభూషణం, బాదావత్ శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మండల స్థాయి కార్యదర్శులు, సహాయ కార్యదర్శి సతాకోటి సత్యనారాయణ, తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## భారత గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్లు



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ప్రజా ఉద్యమాలే సిపిఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమ సమాజ నిర్మాణం కోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుండి నేటి వరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని, సిపిఐ 100వ ఆవిర్భావ వార్షికోత్సవాలు ఆళ్లపల్లి మండల కేంద్రంలో మండల కార్యదర్శి గొగ్గల కృష్ణయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం మర్కోడ్, అనంతోగు, తునికి, బండల రాయపాడు, వెంకటాపురం, పాతూరు వివిధ ప్రాంతాలలో ఘనంగా అరుణ పతాకాల ఆవిష్కరణలు చేశారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గొగ్గల కృష్ణయ్య, సహాయ కార్యదర్శులు పగడయ్య, కొమరం హనుమంతరావు, మండల నాయకులు రేసు సురేందర్, ఎస్‌కే రహీం, గుంతోజు శివ, దీకొండ మల్లేష్, ఎల్లబోయిన నవీన్, కసనబోయిన నరేష్, తాటి ఎల్లయ్య, సూర్య నారాయణ, సమ్మయ్య, రాజు కాంతారావు, ఇమ్మానీయేల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలే సిపిఐ ఆయుధం




**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మం డలంలో ప్రజా ఉద్యమాలే సిపిఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమ సమాజ నిర్మాణం కోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుండి నేటి వరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ పునరుద్ఘాటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ 100వ ఆవిర్భావ వార్షికోత్సవాలను అశ్వాపురం మండలంలో వివిధ ప్రాంతాలలో ఘనంగా అరుణ పతాకాల ఆవిష్కరణలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, రెడ్డి అరుణ, నెల్లిపాక సొసైటీ వైస్ ఛైర్మన్ కమటం సురేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు అనంతనేని శేఖర్, మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, చెలికాని శ్రీనివాస్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, అమెర్ధ పంచాయితీ మాజీ సర్పంచ్ బండ్ల సీతమ్మ, బండ్ల తిరుమలరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలే సిపిఐ ఆయుధం





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ప్రజా ఉద్యమాలే సిపిఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమ సమాజ నిర్మాణం కోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుండి నేటి వరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికీ వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మండలంలో అన్ని శాఖల్లో అరుణ పతాకం ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారామరెడ్డి, మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం, ఎస్ సుబ్బారెడ్డి, మండల సీనియర్ నాయకులు లోకిరెడ్డి శంకర్‌రెడ్డి, సబ్కా నాగేశ్వరరావు, బర్ల వెంకటేశ్వర్లు, మండల మహిళా నాయకురాలు పెరుమాల పిచ్చమ్మ, నాయకులు జహీర్, మేకల రాంబాబు, బలరాం, వెంకటేశ్వర్లు, రాజునగర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలే సిపిఐ ఆయుధం



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టేది సిపిఐ మాత్రమేనని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గార్లపాటి రామనాథం అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో సిపిఐ 100 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా సిపిఐ దిమ్మె వద్ద జెండా ఎగరవేశారు. అనంతరం భారీ ప్రదర్శనతో పాటు మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషిని, మనిషి దోపిడీ చేయని సమ సమాజ నిర్మాణం కోసం ఆవిర్భవించిన సిపిఐ, నాటి నుండి నేటి వరకు ప్రజలకు అండగా ఉంటూ వస్తుందన్నారు. కార్మిక కర్షక ప్రజల కోసం ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉందన్నారు. స్వాతంత్ర సంగ్రామంలోను అనేక పోరాటాలు, అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో సిపిఐ ముఖ్య భూమిక పోషించడంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈకార్యక్రమంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శులు బొర్రా కేశవరావు, ఉకే నారాయణ, నాయకుల జడ శ్రీను, ఆంజనేయులు, కేసర రాగోలు, గంగుల లక్ష్మీ నారాయణ, మాలయ్య, వెంకన్న, ముత్యాలు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.